ఉగాది శుభాకాంక్షలు

1993-2013 నడుస్తున్న చరిత్ర

సంపుటి : 2
సంచిక : 2
రు. 20/-లు
తెనాలి

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

ఏప్రిల్ 2016

- సంస్కృతము తల్లి కొన్ని భాషలకు మటుకు...
- ప్రాథమిక విద్యను మాతృభాషలో తప్పనిసరి చేయాలి
- సక్సెస్ పాఠశాలల నుండి తెలుగుమాధ్యమ విద్యార్థుల గెంటివేత

తెలుగుదనం మచ్చుకైనా కనుపించని అచ్చం సంకరజాతి రాజధాని-అమరావతి



## శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

"మొదట మనం ఆంధ్రులం
కనక తరవాత భారతీయులం
ఇంత సుస్పష్టమైన ఈ విషయం తిక మకలు చేస్తున్నారు కొందరిప్పుడు.
అనుమానాలు కలిగిస్తున్నారు.
అపనమ్మకాలు పుట్టిస్తున్నారు.
అపాయకరమైన ప్రయత్నం ఇది.
నా భారత జాతీయత సుస్థితికోసం తెనుగు వాణ్ణిగా నేనిది దృఢంగా గర్జిస్తున్నాను.
మళ్ళీ చెబుతున్నాను.
మొదట మనం ఆంధ్రులం,
వెంటనే మనం భారతీయులం అని స్ఫురిస్తుందెవరికైనా. ఆంధ్రభాష మన మాతృభాష కనక-మనం ఆంధ్రజాతిలో పుట్టాం కనక-ఆంధ్రదేశం మన కాణాచి కనక-
మొదట మనం ఆంధ్రులం.
మన ఆంధ్రదేశం భరతఖండంలో వొక భాగం కనక,
వెంటనే భారతీయత మనకు సహజంగానే సిద్ధిస్తోంది.
ఇలా కాక మొదట మనం భారతీయులం అయితే? మనం ఆంధ్రులమే అన్న స్ఫురణ యెలా కలుగుతుంది?
మనం గుజరాతీలం అని యెందుకు అనుకోకూడదు యెవరైనా?
తమిళులం అని యెందుకనుకోగూడదు?
మరొకళ్ళమనిన్నీ యెందుకనుకోగూడదు?
మొదట మనం ఆంధ్రులం అనుకుంటే భారతీయులం కాక, ఆఫ్రికన్లమవుతామా?
అమెరికన్లమవుతామా? కనక మనకు భారతీయత మొదటిదనడం అవివేకం"

*-కీ.శే.శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ఆత్మకథ 'అనుభవాలూ-జ్ఞాపకాలూను' నుండి. (భాషా రాష్ట్రాలూ, హద్దులూ ఏర్పడని రోజుల్లో వ్రాసినది. ఇందులో ఆంధ్రులం అంటే తెలుగువాళ్ళం అనీ, ఆంధ్రభాష అంటే తెలుగు అనీ గ్రహించాలి).*

వడ్రంగం పిట్టలలో ఒకరకం ఇది. పర్యావరణ సంక్షోభంలో ఎన్నో రకాల పక్షిజాతులు నశించిపోతున్నాయి. అరుదుగా వుండే ఈ పక్షిజాతి (lesser golden-backed woodpecker) నశించిపోవడానికి అవకాశం వున్న వాటిలో ఒకటి. నేచర్ ఫొటోగ్రఫీలో నిపుణుడైన టి.శ్రీనివాసరెడ్డి గురించి 'పక్షులకు పుట్టినిల్లు భారతదేశమే...' (పుట నెం.30) వ్యాసంలో చదవండి.

## *లోపలి పుటలలో....*


| | | | |
|---|---|---|---|
| **తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక తీర్మానం** | | | -6 |
| **సంపాదక హృదయం :** | దేశభక్తి సరే, దేశభాషల సంగతేంటి? | | -7 |
| **ప్రత్యేక వ్యాసం :** | సంస్కృతము తల్లి కొన్నిభాషలకు మటుకు | -ప్రయాగ కృష్ణమూర్తి | -9 |
| **బౌద్ధ ఉషస్సు :** | బౌద్ధ ఉషస్సు లక్ష్మీనరుసు | -డా॥బొర్రా గోవర్ధన్ | -18 |
| **మనసులో మాట :** | సంపన్న యాచకుడు | -వావిలాల సుబ్బారావు | -22 |
| **సాహితీ రంగం:** | పాడవేమమ్మ కోయిలా... | -మధురాంతకం నరేంద్ర | -24 |
| **పిట్టచూపు:** | సంకరజాతి రాజధాని అమరావతి | -చలసాని నరేంద్ర | -28 |
| **ఫొటోగ్రఫీ :** | పక్షులకు పుట్టినిల్లు భారతదేశమే | -ఏ.హిమబిందు | -30 |
| **శాసనాలు-చరిత్ర :** | అశోకుని బిరుదులు | -డా॥ఈమని శివనాగిరెడ్డి | -33 |
| **శ్రద్ధాంజలి :** | పి.యస్.సుబ్రహ్మణ్యం మరి లేరు | -................ | -34 |
| **జాతి వైతాళికుడు:** | వర్ణన రత్నాకరం-దాసరి లక్ష్మణస్వామి | -డా॥అద్దంకి శ్రీనివాస్ | -36 |
| **తెలుగు :** | తెలుగు మాధ్యమ విద్యార్థుల గెంటివేత | -రమేష్ పట్నాయక్ | -38 |
| **తెలుగులెంక సూక్తులు :** | | -డా॥నాగభైరవ ఆదినారాయణ | -41 |
| **రెల్లి భాష :** | దళిత కవి చెన్నా సన్యాసిరావు | -బద్రి కూర్మారావు | -42 |
| **జానపద కళలు :** | రుంజ | -జ్వలిత | -43 |
| **జనవాణి :** | | | -46 |
| **సమీక్షలు :** | | -డా॥ఇమ్మానేని సత్యసుందరం | -49 |
| **చిత్తూరు కత :** | వక్కాకు | బోయనపల్లి రమణ | -26 |
| **కవితలు** | | | |
| మన పల్లెలెలాగున్నాయి? | | -సడ్డపల్లె చిదంబరరెడ్డి | -21 |
| ఉగాది గీతం | | -గుర్రాల రమణయ్య | -41 |
| తరంగాల్లో చిక్కుకున్న సూర్యకిరణాలు | | -డా॥కత్తి పద్మారావు | -50 |


ముఖచిత్రం ఫొటో : **కె.వెంకటేశ్వర్లు (బొమ్మల వెంకన్న),** కోదాడ
తక్కిన ఫొటోలు : **తమ్మా శ్రీనివాసరెడ్డి**

కైసేత-ముఖచిత్రం : **కలిమిశ్రీ**
రేఖాచిత్రాలు : **బాలి** పకపకలు : **సరసి, శేఖర్**

**పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.**

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

మాసపత్రిక

• నుడి • నాడు • నెనరు

సంపాదకుడు డా॥ సామల రమేష్‌బాబు

శాలివాహన శకం 1938 : మన్మథనామ సంవత్సర ఫాల్గుణ ***(వేగాపి)** బహుళ అష్టమి శుక్రవారం మొదలు దుర్ముఖి నామ సంవత్సర చైత్ర ***(ముత్తాపి)** బహుళ అష్టమి శనివారం వరకు

*** వేగాపి * ముత్తాపి** : తెలుగు నెలలు

## చందా వివరాలు

| | | వ్యక్తులకు | సంస్థలకు | విదేశీయులకు |
|---|---|---|---|---|
| శాశ్వత చందా | : | రూ.5000 | రూ.7500 | -- |
| 5 సం॥ | : | రూ.1000 | రూ.1500 | 150 డాలర్లు |
| 3 సం॥ | : | రూ. 700 | రూ.1000 | 75 డాలర్లు |
| 1 సం॥ | : | రూ. 240 | రూ. 400 | 25 డాలర్లు |

ఎం.ఓ. లేదా తెనాలిలో చెల్లునట్లు బ్యాంకు డి.డి.ని **'అమ్మనుడి'** పేర పంపాలి. చెక్కు పంపేట్లయితే దయచేసి అదనంగా రు.30 లు చేర్చి పంపండి.

ఆన్‌లైన్ ద్వారా చందాను పంపేవారు NEFT / RTGS ద్వారా **'అమ్మనుడి'**-యాక్సిస్ బ్యాంకు, తెనాలి శాఖకు పంపాలి.

**AMMA NUDI - AXIS BANK, TENALI**

అక్కౌంట్ నెం. **915020010550189**

**IFSC Code : UTIB0000556**

ఆన్‌లైన్‌లో చందాను పంపినవారు, ఆ వెంటనే దయతో – చిరునామా, ఫోన్ నెం. తదితర వివరాలను జాబుద్వారాగాని, ఫోన్ మెసేజి ద్వారాగాని తెలుపగలరు.

చందాలు పంపడం, దానికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలకు చిరునామా

**డా॥ సామల లక్ష్మణబాబు,** ప్రచురణకర్త, 'అమ్మనుడి'
8–386, జీవక భవనం, అంగలకుదురు పోస్టు, **తెనాలి**
గుంటూరు జిల్లా – 522 211. ఫోన్ : 9440448244
ఇ–మెయిల్ : ammanudi@gmail.com

**చందాదారులు కోరినట్లయితే ఆన్‌లైన్‌లో కూడా పత్రికను పంప గలము. ఇందుకోసం మీ ఇ-మెయిల్ ఐడిని తప్పక తెలుపగలరు.**

### చందాదారులకు సూచనలు

1. చందా కాలం ముగింపు తేదీ – పత్రిక కవరుమీద మీ చిరునామా పై భాగంలోనే ఉంటుంది. గమనించండి.
2. చందా పూర్తయ్యేందుకు ఒక నెల ముందే దయచేసి మీ చందాను పంపించండి.
3. మీ ఇంటి నెంబరుతో పూర్తి చిరునామాను, పిన్‌కోడ్ నెంబరుతో సహా తెలియపరచాలి. మీ ఫోన్ నెంబరును, వుంటే మీ మెయిల్ ఐడి ని తెలపాలి.
4. మీ చిరునామా మారినట్లయితే దయచేసి వెంటనే తెలియజేయండి.

## రచయితలకు సూచనలు

1. విభిన్న అంశాలపై వ్యాసాలను పంపవచ్చు. ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకుండా ఉండాలి. అన్నిరంగాలలో తెలుగువారి శ్రేయస్సుకు సంబంధించిన రచనలను పంపండి. విమర్శలు విషయం పైనే ఉండాలి గాని వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. అప్రజాస్వామిక రచనలను తీసుకోలేము. సరళమైన తెలుగులో వ్రాయాలి. 2. రచనలను యూనికోడ్‌లో గాని, అను ఫాంట్స్ లో గాని టైప్ చేసి లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్ చేసి ammanudi@gmail.com కు పంపాలి. లేదా కొరియర్ / రిజిష్టర్డ్ / సాధారణ పోస్టులో పంపవచ్చు. 3. రచనతోపాటు రచన స్వంతమేనని, ఇతర పత్రికలకు గాని, ఇంటర్నెట్ పత్రికలకు గాని పంపలేదని, పరిశీలనలో లేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీపత్రాన్ని స్పష్టంగా వ్రాసి పంపాలి. పోస్టల్ చిరునామా, ఫోన్ నెం., ఇ-మెయిల్ కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము. 4. మాకు పంపే రచన నకలును మీ వద్ద ఉంచుకోండి. ప్రచురణకు ఎంపిక చేయని రచనలను తిప్పి పంపడం వీలుకాదు.

## కథారచయితలకు, కవులకు విన్నపం

1. మాట్లాడుకొనే తెలుగులో వ్రాసిన కథల్ని **'నడుస్తున్న చరిత్ర'** ప్రచురించిన సంగతి చదువరులకు, రచయితలకు తెలిసిందే. ఈ సంప్రదాయాన్ని **'అమ్మనుడి'** పత్రిక కొనసాగిస్తున్నది. పాత్రల సంభాషణలు తప్పనిసరిగా మీ ప్రాంతంలో మాట్లాడుకొనే తెలుగు తీరులో ఉండాలి. కథాచిత్రణ కూడా మీ తెలుగు తీరులోనే ఉంటే మంచిది. కఠినమైన సమాసాలను ఉపయోగించవద్దు. తేలికైన తెలుగు మాటలు కుదరకపోతే జనం వాడుకలోని ఇతర ప్రాంతాల తెలుగు మాటల్ని వ్రాయవచ్చు. తప్పనిసరి అయితే తప్ప ఏ ఇతర భాషల మాటలను ఉపయోగించవద్దు. ఈ సూచనలే కవితలకూ వర్తిస్తాయి.

2. **'అమ్మనుడి'**లో ప్రచురణకు తీసుకొనే కథలు, కవితలు తెలుగువారి సామాజిక, భాషాసంస్కృతుల వికాసానికి తోడ్పడేవిగా ఉండాలి.

3. ప్రతినెలా ఒకటి లేక రెండు కథలను మాత్రమే ప్రచురించగలం. ముద్రణలో 2 లేక 3 పుటలకు మించకుండా ఉండేవాటినే తొలి ఎంపికకు తీసుకుంటాము. కవితలు 20 నుంచి 30 వరుస (లైను)లకు మించకూడదు. ప్రతినెలా 4 లేక 5 కవితలకు మించి పత్రికలో చోటుండదు.

రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా
**డాక్టర్ సామల రమేష్‌బాబు,**
సంపాదకుడు, **అమ్మనుడి,**
జి–2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి,
మాచవరం, విజయవాడ–520004.
e-mail : ammanudi@gmail.com
దూరవాణి: కార్యాలయం : *0866-2439466*
సంపాదకుడు : *9848016136*

**డా॥ఎన్.వసంత్,** హోసూరు, తమిళనాడు సెల్ : 94883 30209

"తెలుగుభాషా పరిరక్షణలో అమ్మనుడి పత్రిక గురించి చదువరులకు చెప్పనవసరం లేదు. రాష్ట్రేతర తెలుగు ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా తమిళనాడు తెలుగువారి గోడు పట్టించుకునే ఏకైక పత్రిక అమ్మనుడి అంటే అతిశయోక్తి కాదు. పత్రిక ఎదుగుదలను కోరుకుంటూ మొదటి విడతగా రు.10,000/-లు పంపుతున్నాను. కృష్ణగిరి జిల్లా తెలుగు రచయితల సంఘం కార్యదర్శిగా వున్నాను. తెల్లకొక్కర్ల తెప్పం, వెండిమొయిళ్ళు-బండబతుకులు, ఆటాడుకుందాం రా కథా సంకలనాలతోపాటు పలు పత్రికల్లో కవితలు, వ్యాసాలు వ్రాశాను".

# తెలుగుజాతి (ట్రస్టు) విన్నపం

'నడుస్తున్న చరిత్ర' ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్‌లోనే కాక, పొరుగు రాష్ట్రాల్లోనూ నివసిస్తున్న తెలుగువారి శ్రేయస్సుకు, తెలుగు భాషోద్యమ నిర్మాణానికి కృషి జరిగింది. దక్షిణ భారతదేశమంతటా చిక్కగా అల్లుకొని, మొత్తం దేశంలోనేకాక, అనేక ఇతర దేశాల్లో కూడా భాషా సాంస్కృతిక మూలాలను విస్తరించుకొనివున్న తెలుగుజాతిలో చైతన్యాన్ని పెంపొందించి, వారిలో సంఘీభావాన్ని, భావసమైక్యతను బలపరచవలసిన అక్కరను గుర్తించిన కొందరు కార్యకర్తలు అందుకోసం పనిచేస్తున్నారు. అయితే, అనివార్య కారణాల వల్ల నడుస్తున్న చరిత్ర పత్రికను 2013 నవంబరు నుంచి నిలిపి వేయవలసి వచ్చింది. మళ్ళీ పత్రికను ప్రచురించడంతోపాటు తెలుగు నుడి, చరిత్ర, జాతి ముందడుగుకు అవసరమైన పుస్తకాల ప్రచురణను, ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని తలపెట్టాము. ఇందుకోసం 'తెలుగుజాతి' పేరిట ఒక ట్రస్టును నమోదు చేయించాము. (92/2014). తెలుగు 'అమ్మనుడి"గా కలిగినవారు ఎక్కడ నివసిస్తున్నా, వారి శ్రేయస్సు కోసం ఈ సంస్థ పనిచేస్తుంది.

2015 మార్చి నుంచి **అమ్మనుడి** పత్రికను ప్రచురిస్తున్నాము. పుస్తకాల ప్రచురణ కార్యక్రమంలో భాగంగా తొలుత స.వెం.రమేశ్ వ్యాసాల సంకలనం **'ఎల్లలు లేని తెలుగు'**ను విడుదల చేశాము. త్వరలోనే మరికొన్ని ప్రత్యేకమైన పుస్తకాలను వెలువరించ బోతున్నాము. ఈ ట్రస్టును బలమైన పునాదులపై, తగినన్ని వనరులతో బలపరచటానికి మీ అందరి చేయూత కావాలి. ట్రస్టు నిర్మాణంలో తోడ్పడాలని విన్నవిస్తున్నాము.

**ట్రస్టుకు విరాళాలనిచ్చి తోడ్పడ గోరుతున్నాము.**

| | |
|---|---|
| రాజ పోషకులురు. 1,00,000/-లు | పోషకులు రు. 25,000/-లు |
| విశిష్ట పోషకులు రు. 50,000/-లు | ప్రోత్సాహకులు రు. 10,000/-లు |

దాత ఫోటోను, క్లుప్తంగా పరిచయాన్ని **'అమ్మనుడి'** పత్రికలో ప్రచురిస్తాము.పత్రికను, ట్రస్టు ప్రచురించే పుస్తకాలను ఉచితంగా పంపిస్తాము.

సొమ్మును చెక్ / డ్రాఫ్టుగా / ఆన్‌లైన్‌లో 'TELUGUJAATHI' పేర పంపాలి. యాక్సిస్ బ్యాంక్, సికిందరాబాదు.

అక్కౌంట్ నెం. 914020020387880 I.F.C.Code : UTIB0000068

**డా॥ సామల రమేష్‌బాబు,** మేనేజింగ్ ట్రస్టీ, 9848016136 ట్రస్టీలు : **పారుపల్లి కోదండరామయ్య** 9505298565, **డా॥వెన్నిసెట్టి సింగారావు** 9393015584, **స.వెం.రమేశ్** 8500548142, **సామల లక్ష్మణబాబు** 9440448244




తెలుగుజాతి ట్రస్టు ప్రచురణం

పుటలు : 254

వెల : రు.200/-లు

**మీరు చదివారా? చదవకపోతే, వెంటనే చదవండి.**

రెండు తెలుగు రాష్ట్రాలకు బయటి రాష్ట్రాలలోని తెలుగువారి గురించి ఎన్నో విశేషాలు తెలుసుకోండి. తెలుగు సమాజ పరిశోధకుడు, నిరంతర అన్వేషి **స.వెం.రమేశ్** వ్యాసాల సంపుటి.

**'ఎల్లలు లేని తెలుగు'**

పుస్తకం కావలసినవారు రు.200/-లను ఎం.ఓ గాని, బ్యాంక్ డ్రాఫ్టు గాని పంపాలి. సొమ్ము చేరిన వెంటనే పుస్తకాన్ని కొరియర్ ద్వారా గాని రిజిస్టర్డు బుక్‌పోస్టుగా గాని పంపగలము. చిరునామా, ఫోన్ నెంబరుతో సహా తెలియపరచాలి.

డా॥సామల లక్ష్మణబాబు, ట్రస్టీ, తెలుగుజాతి (ట్రస్టు), 8-386, జీవక భవన్, అంగలకుదురు, తెనాలి-522 211, ఫోన్ : 94404 48244

హైదరాబాదులో : నవోదయ బుక్‌హౌస్, ఆర్యసమాజ్ ఎదురు సందు, కాచిగూడ క్రాస్‌రోడ్స్ దగ్గర, ఆర్ట్స్ అండ్ లెటర్స్, ఇందిరాపార్క్ క్రాస్‌రోడ్స్ వద్ద లభించును.

# ప్రాథమిక విద్యను మాతృభాషలో తప్పనిసరి చేయాలి
# తెలుగు రాష్ట్రాలు తమ భాషావిధానాన్ని ప్రకటించాలి
# తెలుగుభాషా శాస్త్రజ్ఞుల వేదిక తీర్మానం

తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక నిర్వహించే 7వ జాతీయ సదస్సు ఈ నెల 11, 12 తేదీలలో హైదరాబాదు విశ్వవిద్యాలయంలో మైసూరులోని సిఐఐఎల్ వారి సహకారంతో జరిగింది. తెలుగుభాష (ప్రాచీనం–అర్వాచీనం) అనే అంశంపై తెలుగు భాషాభివృద్ధిని కేంద్రంగా తీసుకొని సుప్రసిద్ధ ఆచార్యులు, భాషాశాస్త్రవేత్తలు, విద్యార్థులు, పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొని పరిశోధక పత్రాలను సమర్పించారు. ఒకరోజు ఆధునిక తెలుగుభాషపై జరిగిన పరిశోధనలపై పలువురు గోష్ఠీపత్రాలను సమర్పించారు. ఆధునిక తెలుగు, వ్యావహారిక తెలుగు, మాండలిక తెలుగు, అనువాదం, ప్రాచీన సాహిత్యం, శైలీశాస్త్రం, భాషా అనువర్తనాలు, పదాంశ విజ్ఞానం, ధ్వనిశాస్త్రం, వర్ణవిజ్ఞానం, వాక్య విజ్ఞానం, అర్థ విపరిణామం, ఆదాన ప్రదానాలు, భాషా సంసర్గం, నిఘంటు నిర్మాణం మొదలైన అనేక అంశాలపై ఈ పత్రాలు అందరినీ ఆలోచింపజేశాయి. ఈ సదస్సు ప్రారంభ సమావేశంలో అతిథులుగా స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ డీన్ డా॥పంచానన్ మొహంతి, డా॥విజయ సారథి (సిఐఐఎల్), డా॥సామల రమేష్‌బాబు (అమ్మనుడి పత్రికా సంపాదకులు, తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షులు) డా.బి.రామ కృష్ణారెడ్డి, డా॥హరిబండి లక్ష్మి పాల్గొన్నారు. తెలుగుభాషా శాస్త్రజ్ఞుల వేదిక ఆశయాలను తెలియజేశారు. భాషా పరిశోధనలు క్రియాశీలం గానూ, ఆలోచనాభరితంగానూ ఉండాలన్న ఉద్దేశంతో రెండోరోజు జరిగిన రెండు ప్రధానమైన విభాగాలు ఈ సదస్సులో అందరినీ ఆలోచింపజేశాయి. అందులో మొదటిది ప్రాచీన తెలుగుపై చర్చాసదస్సు. ఈ సదస్సును డా॥అద్దంకి శ్రీనివాస్ అధ్యక్షులుగా చేసిన సమన్వయ గోష్ఠిలో కీ.శే.పి.యస్.సుబ్రహ్మణ్యం, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, ఆచార్య పరిమి రామనరసింహం, వెన్నెలకంటి ప్రకాశం, ఆచార్య జి.ఉమామహేశ్వరరావు, కస్తూరి విశ్వనాథం, ఆచార్య ఎ.ఉషాదేవి, ఆచార్య బి.రామకృష్ణారెడ్డి ప్రసంగించి ప్రాచీన భాషలో జరగవలసిన పరిశోధన రంగాలను సమీక్షించారు. ఆ తరువాత తెలుగును సాంకేతికంగా పరిపుష్టం చేయాలనే ఉద్దేశంతో–హైదరాబాదు విశ్వవిద్యాలయం వారు అనువర్తిత భాషాశాస్త్ర అధ్యయన శాఖలో రూపొందించిన పదవిశ్లేషిణి (Morphological Analyser) అనే ఉపకరణాన్ని తయారుచేసే విధానంపై ఆచార్య జి.ఉమామహేశ్వరరావు, డా॥అద్దంకి శ్రీనివాస్, డా॥కె.రాజ్యరమ కార్యశాలలను నిర్వహించారు. ఆధునిక భాషకు 90 శాతం పనిచేసే ఈ పదవిశ్లేషిదని ప్రాచీనభాషకు తయారు చేస్తే ప్రాచీన గ్రంథాలన్నింటినీ సులభంగా అర్థం చేసుకొనే వీలు ఏర్పడుతుందని వీరు చెప్పారు. అనంతరం రెండోరోజు సాయంత్రం ఆచార్య జె.ప్రభాకరరావు గారి నిర్వహణలో 'భారతదేశంలో భాషా సంక్షోభం' అనే అంశంపై చర్చావేదిక జరిగింది. మాతృభాషకు దూరమౌతున్న భాషా సమూహాలు సహజత్వానికి దూరంగా జీవించవలసి వస్తోందనీ, ఎంతో ప్రతిభ ఉన్నా ఆంగ్లంలో అత్యుత్తమస్థాయిలో రాయలేక ప్రతిభ మొత్తం నిర్వీర్యమౌతోందని ఆవేదన వ్యక్తం చేశారు. డా॥సామల రమేష్‌బాబు భాషాభివృద్ధి కోసం అటు ప్రభుత్వంలోనూ ఇటు ప్రజలలోనూ సత్వరం తీసుకురావలసిన మార్పులను సూచించారు. వారి సూచన మేరకు కొన్ని తీర్మానాలను కూడా ఆమోదించి వాటిని ప్రభుత్వం దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకువెళ్ళేందుకు నిర్ణయించారు. తెలుగుభాష చుట్టూ కమ్ముకొన్న చీకట్లను తరిమికొట్టడానికి పలువురు భాషావేత్తలూ, భాషా ప్రియులు ఒక వేదికను ఏర్పాటు చేసుకొని ఇలా సమీక్షించుకోవడం భాషాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందనీ భావితరాలకు స్ఫూర్తిదాయకంగా వుంటుందనీ అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

**ఆమోదించిన తీర్మానాలు**

1. దేశీయ విజ్ఞానాన్ని, వారసత్వ సంపదను రక్షించుకోవడానికి, భారతీయ సంస్కృతిని, సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి మాతృభాషల్లో పాఠశాల విద్యను బోధించాలని, కనీసం ప్రాథమికవిద్యను దేశమంతటా మాతృభాషలోనే బోధించాలని సదస్సు అభిప్రాయపడింది. రాజ్యాంగం ప్రకారం 'విద్య' కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో ఉన్నందున–కేంద్ర ప్రభుత్వ నేతలే ఈ అంశంపై పూనిక వహించి, రాష్ట్రాల సమ్మతితో తమ జాతీయ భాషావిధానంలో భాగంగా దేశమంతటా ప్రాథమిక విద్యను మాతృభాషల్లో తప్పనిసరి చెయ్యాలని ఈ సదస్సు కోరింది. ఇందుకోసం రాజ్యాంగానికి తగు సవరణ చెయ్యాలని కూడా ఈ సదస్సు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.
2. వివిధ రాష్ట్రాల్లోని భాషాల్పసంఖ్యాకులకు ప్రాథమిక విద్యను వారి మాతృభాషలో బోధించుటకు రాజ్యాంగంలోని 350(ఎ) అధికరణం అవకాశం కల్పిస్తున్నా, అది ఎక్కడా అమలు కావడం లేదనీ, అందువల్ల ఆ అధికరణాన్ని తగువిధంగా సవరించి, మాతృభాషలో ప్రాథమిక విద్య బోధనను భాషాల్ప సంఖ్యాకులకు కూడా తప్పనిసరి చేయడానికి చర్యలు గైకొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సదస్సు తీర్మానించింది.
3. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ భాషా మంత్రిత్వ (భాషా సాంస్కృతిక మంత్రిత్వ) శాఖలున్నందున వాటిని వినియోగించుకొని తెలుగు భాషను వికసింపజేసుకోవలసి వున్నదని, అందువల్ల రెండు తెలుగు రాష్ట్రాలూ తమ భాషా విధానాన్ని స్పష్టంగా ప్రకటించడం అవసరం అని ఈ సదస్సు అభిప్రాయపడింది. విద్యాబోధన, పరిపాలనా రంగాల్లో తెలుగుకు ప్రాధాన్యతనిస్తూ రెండు తెలుగు ప్రభుత్వాలూ తమ భాషా విధానాన్ని వెంటనే ప్రకటించాలని ఈ సదస్సు కోరుతూ తీర్మానించింది.
4. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ భాషా మంత్రిత్వ శాఖల క్రింద తెలుగు భాషాభివృద్ధికై ఒక తెలుగు అభివృద్ధి ప్రాధికార సంఘాన్ని (తెలుగు డెవలప్‌మెంట్ అథారిటీ) ఏర్పరచి తెలుగుని ఆధునిక భాషగా పెంపొందించేందుకు కృషి చేయాలని కోరుతూ తీర్మానించింది.

సంపుటి : 2 సంచిక : 2
**అమ్మనుడి**
ఏప్రిల్ 2016

సంపాదకీయం

# దేశభక్తి సరే, దేశభాషల సంగతేమిటి?

ఇప్పుడు రాజకీయ నాయకుల దేశభక్తి గురించి, జాతీయవాదం గురించి వాదోపవాదాలు, చర్చలు, జరుగుతున్నాయి. చివరికి ఇదంతా అధికారపార్టీకి ప్రతిపక్షాలకు మధ్య ఒక పెద్ద రాజకీయ యుద్ధంగా మారింది. స్వాతంత్ర్యోద్యమరోజుల్లో బ్రిటీషు వలసపాలకులను వ్యతిరేకించడమే దేశభక్తి. బ్రిటీషు వారు ఈ దేశాన్ని ఆక్రమించుకొనకముందు మనదేశాన్ని పాలించిన ముస్లిమ్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడటమే దేశభక్తి. తర్వాతి కాలంలో ఉమ్మడి శత్రువైన బ్రిటీషు వారిపైన హిందువులు ముస్లిములు కలిసే పోరాడారు. దేశం నుంచి తమను తరిమివేసే రోజులు దగ్గరపడ్డాయని బ్రిటీషు పాలకులు తెలుసుకొని మనకు స్వతంత్రాన్ని ప్రకటించి వాళ్ళు తోకముడిచారు. ఈ లోపుగా హిందువులకు ముస్లిములకు మధ్య వైమనస్యాన్ని పెంచి పోషించి, దేశాన్ని ముక్కలు చేసి, పాకిస్తాన్‌ను ఏర్పాటు చేశారు. మిగిలిన దేశాన్ని కూడా ముక్కచెక్కలు చేయాలనే కుట్రతో హైదరాబాద్, కాశ్మీర్ లాంటి సంస్థానాలను రెచ్చగొట్టి మరీ వెళ్ళారు. ఆ రెండింటినీ విముక్తం చేసుకోగలిగినా అక్కడి ముస్లిమ్ జాతీయవాద రాజకీయాలు బలంగా తయారయ్యాయి. ఆ రెండుచోట్లా భారత వ్యతిరేక ముస్లిం రాజకీయ నాయకులు ఆధిపత్యం వహిస్తూనే వున్నారు. వారు తప్ప, తక్కిన దేశమంతా వున్న ముస్లిములు ఈ నేలతల్లి బిడ్డలే. చరిత్ర క్రమంలో ఇస్లాం మతంలో పుట్టినా వారి జీవితాలు ఈ నేలతోనే ముడిపడివున్నాయి. దేశభక్తి విషయంలో వాళ్ళెవరూ వెనుకబడి లేరు. దేశభక్తికి ప్రతీకలుగా చరిత్రలో నిలిచిపోయినవారు వారిలో ఎందరో వున్నారు.

ఇప్పుడు రాజకీయాలు కులమతాలను అడ్డంగా వాడుకుంటున్నాయి. కులరాజకీయాలు చిమ్మే విషం ఆధిపత్యవాదులకు అధికారాన్నందిస్తున్నది. కులబలాన్ని ఆధారం చేసుకొని చెలగాటమాడుతూ సమాజ విఘటనకు దారితీసే కుల రాజకీయాలు దేశ వ్యతిరేక చర్యలే అవుతాయి. కులం వలెనే మతం చేసే రాజకీయాలు కూడా దేశసమైక్యతను నాశనం చేసేవే. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ముస్లిములున్న దేశం భారత్ అనే సంగతిని మరవకూడదు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నదంతా ఓట్లకోసం, అధికారం కోసం. ప్రపంచంలో ఇప్పుడు ఉగ్రవాదం విలయతాండవం చేస్తున్నది. ఉగ్రవాదులకు భారతదేశం కూడా ఒక ప్రధాన శత్రువు. పైగా జీహాదీవాదం ఆధారంగా పని చేస్తున్న ఉగ్రవాదం తమ లక్ష్యాల సాధన కోసం ఎంతకైనా తెగిస్తున్నది.

మన రాజకీయ పార్టీలు ఇప్పుడు దేశభక్తిని రాజకీయాలకు వాడుకుంటున్నాయి. హిందూత్వవాదులంతా దేశభక్తులుగా ముద్రవేసుకున్నందున వారిని వ్యతిరేకించేవారంతా ఇస్లామిక్ అతివాదులను, ఉగ్రవాదానికి ఊతమిచ్చేవాళ్ళను సమర్థించాలా? దేశద్రోహ నినాదాలు చేసేవారిని వెనకేసుకు రావడం సరైనదేనా?వాళ్లు ఆలోచించుకోవాలి. ఇప్పుడు దేశభక్తిని రాజకీయ అంశం చేయడం వల్ల ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతోపాటు మళ్ళీ సమాజం ఈ పేరుతో చీలిపోతుంది. మన రాజకీయాలు ఇంత విషపూరితం కావాలా?

భారత సామాజికవ్యవస్థ నుండి కులాలు, మతాలు పూర్తిగా కనుమరుగవ్వాలని కోరుకోవడం ఒక అందమైన కల కావచ్చు. కానీ వాస్తవం మాత్రం కాదు. అందుకే– సోషలిస్టు రాజ్యం ఏర్పడితే కులాల, మతాల భేదాలు, తగాదాలు నశించిపోతాయనుకున్నా, హిందూత్వ రాజ్యం ఏర్పడగానే పతితులు లేని దరిద్రులు లేని ఆర్య సమాజం రూపొందుతుందని అనుకున్నా అదంతా ఒట్టి భ్రమ.

అదే విధంగా– మనదేశంలో వున్న వందలాది అమ్మనుడుల(మాతృభాషల) స్థానంలో హిందీ ఏకైక జాతీయ భాష ఏర్పడుతుందనో, అంతర్జాతీయ భాషగా పెరుగుతున్న ఆంగ్లాన్ని మన భాషగా చేసుకుంటే క్రమంగా ఈ భాషలన్నీ కనుమరుగవుతాయనో అనుకుంటే అంతకంటే అమాయకత్వం, తెలివితక్కువతనం వేరే వుండవు.

కులాలు, మతాలు, భాషలు నాటి అనేక సామాజిక సాంస్కృతిక రాజకీయ అవసరాలను తీర్చిదిద్దటానికి

ఆయా సమాజాల్లో ఏర్పడినవే. ఒక ప్రాంతానికి మరొక ప్రాంతం తెలియని, చరిత్రకందని రోజుల్లోంచి ఇప్పుడు ప్రపంచాన్నంతా కంటితో చూడగలిగి, చెవులతో వినగలిగి, గ్రహాంతరయానం చెయ్యగలిగిన కాలంలోకి వచ్చాం. అయినా, కులాల్లో కలబోతలు, వెలివేతలు జరిగి వుండవచ్చు గానీ అవి రోజురోజుకు బిగుసుకుపోతున్నాయి. మతాలు ఆచరణలో శాంతికి బదులు అశాంతినే పంచుతున్నాయి.భాషల సంగతికొస్తే ఆధిపత్య భాషల తాకిడికి చిన్నచిన్న భాషలు కకావికలైపోయి, ఉనికి పోరాటాలకు పూనుకోవలసిన పరిస్థితి నెదుర్కొంటున్నాయి. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడానికి అమ్మనుడుల రక్షణ కీలకం అని యునెస్కో పదేపదే చెప్తున్నా భారత ప్రభుత్వానికి గాని, నేతలకు గాని అదేమీ పట్టినట్లు లేదు.

ఆధిపత్య వాదానికి సాధనంగా భాషను ఉపయోగించుకున్న ఘనత మన రాజకీయ నాయకులదే. హిందీని జాతీయభాషగా కీర్తించాలనేవారికి సంఖ్యాపరమైన ఆధిక్యత ఒక సాకుగా నిలిచింది. త్రిభాషా సూత్రాన్ని జాతీయ విధానంగా ప్రకటించినప్పుడు బలమైన జనసంఖ్య చరిత్ర, సంస్కృతి కలిగిన ద్రావిడ భాషలకు అన్యాయం జరిగింది. హిందీ భాషా రాష్ట్రాల్లో వాస్తవానికి రెండు భాషల సూత్రమే నడుస్తున్నది. అక్కడ హిందీ, దానితోపాటు ఇంగ్లీషే. కానీ ద్రావిడ భాషా రాష్ట్రాల్లో మాత్రం తమ అమ్మనుడులతోపాటు ఇంగ్లీషును, హిందీని కూడా నేర్చుకోవాల్సి వస్తున్నది. ఈ సిద్ధాంతాన్ని తమిళనాడు ప్రశ్నించింది. హిందీ ఆధిపత్యాన్ని వ్యతిరేకించి 'తమిళ్-ఇంగ్లీషు' అనే రెండు భాషల సిద్ధాంతానికే కట్టుబడిపోయింది.

భారతదేశంలో ప్రజలంతా ఒకేజాతికి చెందినవారు కాదు. ద్రావిడ భాషామూలాలకు చెందిన తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషలకు, ఇండో ఆర్యన్ భాషా మూలాలకు చెందిన ఉత్తర భారతదేశ భాషలకు ఎన్నో తేడాలున్నాయి. ఈ వైవిధ్యభరిత సమాజంలోంచి భారత ప్రజలను ఒక జాతిగా రూపొందించాలనే ప్రయత్నం స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి జరుగుతూనే వుంది. ఈ క్రమంలో తమను తాము రక్షించుకోలేని భాషాజాతులు క్రమంగా కనుమరుగయ్యే వీలుంది.

మన రాజ్యాంగం భాషా జాతుల ఉనికిని పరోక్షంగా ఆమోదించింది. ప్రత్యేకించి 8వ షెడ్యూలు ఇవ్వడమే దీనికి సాక్ష్యం. భాషా ప్రయుక్త రాష్ట్రాల రూపకల్పన చేయడమంటేనే అర్థమిది. కేవలం భాషే కాకుండా దానితోపాటు ఇతర అనేక విషయాలు కూడా రాష్ట్రాల ఏర్పాటుకు దోహదం చేస్తాయి. అందువల్ల కేంద్రం రాష్ట్రాలమీద ఆధిపత్యం చెలాయించగలుగుతున్నది గాని, రాజ్యాంగం ఆ భాషల రక్షణకు ఎటువంటి హామీని ఇవ్వడం లేదు. అందువల్ల 17వ విభాగంలోని మొత్తం 4 అధ్యాయాలను, దానితోపాటు మత, సాంస్కృతిక, విద్యా హక్కులకు సంబంధించిన 25-30 అధికరణలను సమీక్షించవలసిన సమయం వచ్చింది. 60 ఏళ్ళకు పైగా పొందిన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని వివరమైన చర్చ జరగడం అవసరం. అన్ని భాషల, భాషాజాతుల రక్షణను, వికాసాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ చర్చ జరగవలసి వున్నది.

ఇప్పుడు మాతృభాషలు సంక్షోభంలో వున్నాయి. దేశ ఐక్యతకు, చీలికకు మరొక కారణంగా భాషా సమస్య కూడా తయారు కాకూడదనుకుంటే మాతృభాషలకు పూర్తి రక్షణ ఇచ్చే రాజ్యాంగం కావాలి. ప్రజల భాషలను, విద్యా సాంస్కృతిక వారసత్వ సంపదను రక్షించగలిగేదిగా మన రాజ్యాంగాన్ని సరిదిద్దుకోవాలి. దీనిపై చర్చను చేపట్టాలని మేధావులకు, ప్రజాహిత సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

తెలుగుజాతికి సంబంధించినంతవరకు- రెండు తెలుగు రాష్ట్రాల్లో వున్న 9 కోట్ల ప్రజలు గాక ఇతర రాష్ట్రాలలో మరి 9 కోట్లమంది తెలుగువారున్నారు. భాషారాష్ట్రాల ఏర్పాటు వారికి అశనిపాతమే అయింది. ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వలసపోయిన వారు కాదు. వాళ్ళంతా అక్కడి నేలతల్లి బిడ్డలు. వారంతా తమ భాషా సంస్కృతులను కోల్పోతూ సామాజిక అనాథలవుతున్నారు. రాజ్యాంగం గాని, కేంద్రం గాని, రాష్ట్రాలు గాని వీరికి ఎటువంటి రక్షణనివ్వలేకపోతున్నాయి. కనుక మాతృభాషల సంక్షోభంలో అందరికంటే ఎక్కువగా తెలుగు భాషాజాతీయులు కూరుకుపోయారు. భాషల సంక్షోభం దేశద్రోహం ముద్రను వేయించుకోకముందే పరిష్కారాన్ని సాధించాలి. ఇందుకు రెండు తెలుగు రాష్ట్రాల నేతలు, మేధావులు, బాధ్యత గల పౌరులు ముందుకు రావాలి.

**1-4-2016**

సామల రమేష్ బాబు

-ప్రయాగ కృష్ణమూర్తి
81790 63842

# సంస్కృతము తల్లి కొన్ని భాషలకు మటుకు...

**"సంస్కృతము తల్లి కొన్ని భాషలకు మటుకు**
**అన్ని భాషల కది తల్లి యనుట తప్పు**
**ద్రవిడ భాషల కసలది తల్లి కాదు**
**కారణము వాటి మూలాలు వేరుగనుక"**

సంస్కృతం ఒక గొప్ప భాష. అంతులేని పదజాలం ఆ భాషకు సొంతం. సాంకేతిక పదసృష్టికి అనువైన భాష. ఊహ ఎంత చేయగలమో అంతటినీ అరటి పండు ఒలిచి చేతిలో పెట్టినంత సుఖంగా చెప్పగల భాష. అందుకే ఎంత క్లిష్టమైన భావాన్నైనా సులభంగా వివరించి చెప్ప టానికి పండితులు ఈ భాషనే ఎన్నుకుంటారు. కొత్త భావం మదిలో మెదిలినప్పుడు దాన్ని సునాయాసంగా శ్లోకంలో నిక్షిప్తం చేసి దాచుకోటా నికి వీలైన భాష. కంప్యూటరైజేషన్‌కు పనికి వచ్చే ప్రపంచ భాషల్లో సంస్కృతానికే మొదటిస్థానం దక్కుతుందని శాస్త్రజ్ఞుల ఉవాచ. సంస్కృత వాఙ్మయం చాలా పెద్దది. పురాతనమైనది. సత్సంకల్పంతో భారతీయ ఋషులు చేసిన కృషి అంతా ఈ భాషలోనే, ఇందులో గొప్ప సాహిత్యం వున్నది. మన వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ఇతిహాసాలు, వ్యాక రణాది శాస్త్రాలు, శంకరాచార్య స్తోత్రాలు, గ్రంథాలు కవికుల గురువు మహాకవి కాళిదాసు, మాఘుడు, భవభూతి, దండి మొదలగు వారి ప్రసిద్ధమైన కావ్యాలు, నాటకాలు అన్నీ సంస్కృతంలోనే వున్నాయి. పంచతంత్రం, హితోపదేశం, భర్తృహరి సుభాషితాలు, ధర్మవివేకం, భావశతకం, కవితామృతకూపం, సదుక్తి కర్ణామృతం ఇత్యాదులు ఎన్నో వున్నవి. చివరకు నిత్యపూజకు పనికి వచ్చే మంత్రాలు కూడ సంస్కృతం లోనే వున్నవి. అందుకే దీన్ని దేవభాష అన్నారు. దేవతలను కొలిచే భాష కావచ్చు. దేవతలంటే ఊర్ధ్వలోకవాసులని పురాణాలలో చెప్పబడిన మాట. కానీ మనకేదైనా కష్టం కలిగినపుడు హఠాత్తుగా తటస్థించిన ఒక వ్యక్తి ఉపాయం చెప్పి ఆ కష్టాన్ని తొలగించినప్పుడు దేవుడిలాగా వచ్చి నా కష్టాన్ని తీర్చాడు అంటాము. కృతజ్ఞతలు చెపుతాము. అందు వల్ల లౌకికంగా చూస్తే దేవతలంటే దయార్ద్రహృదయులని, సత్పురుష లని, సజ్జనులని, సదాచారసంపన్నులని, విజ్ఞులని మనం నిర్వచించుకో వచ్చు. దివ్య భావాలు గల వారెవరైనా దేవతలే. దేవభాషంటే దైవదత్త మైన భాష అనీ అనుకోవచ్చు.

సాక్షాత్తు దేవతలు మాట్లాడిన భాషనుకున్నారు గనుక, దేవతలు ఎప్పటినుంచో వున్నారు గనుక సంస్కృతం అత్యంత ప్రాచీనమైన భాషనీ, అందువల్ల అన్ని భాషలు దాని నుంచే పుట్టినవనీ భావించి "జనని సంస్కృతంబు సకల భాషలకును" "తల్లి సంస్కృతంబు ఎల్లభాషలకును, సకల భాషల ప్రముఖంబు సంస్కృతంబు" అని ఎందరో తెలుగు కవులు పద్యాలు వ్రాశారు, కానీ భాషాశాస్త్ర పరిశోధనల రీత్యా ఆ భాష ఆర్యుల ద్వారా భారతదేశంలోనికి క్రీ.పూ. 2000 ప్రాంతంలో ప్రవేశించిందని చరిత్రకారులు చెప్పినమాట.

వేద సాహిత్యం ప్రకారం క్రీ.పూ. 2000 సంవత్సరానికి పూర్వం భారతదేశ చరిత్ర, సంస్కృతి ఉన్నట్లు ఆధారాలు లేవు. కానీ 1921 లో రాయబహద్దూర్ దయారామ్ సహాని హరప్పా నగరాన్ని రావి నది ఒడ్డున కనుక్కొన్నాడు. 1922లో ఆర్.డి. బెనర్జీ సింధూ నది కుడి ఒడ్డున ఉన్న మొహంజొదారోను వెలికితీశాడు. ఈ పరిశోధనల వల్ల క్రీ.పూ. 3200 ఏళ్ళ నాటికే భారతదేశంలో సుమేరియా, అక్కడ్, బాబిలోనియా, ఈజిప్టు, అస్సీరియా లాంటి గొప్ప ప్రాచీన నాగరికతలకు ఏమాత్రం తీసిపోని నాగరికత హరప్పా ప్రాంతంలో వున్నట్లు పరి శోధకులు నిర్ధారించారు. ఈ నాగరికతను పురావస్తు శాస్త్రజ్ఞులు ఇండో-సుమేరియా నాగరికత అని, హరప్పా నాగరికత అనీ (సర్ జాన్ మార్షల్) సరస్వతీ- సింధు నాగరికత అనీ, హక్ర-ఘగ్గర్ నాగరికత అనీ పిలు స్తారు. కనుక ఆర్యులు మన దేశంలోకి ప్రవేశించేనాటికే ఇక్కడ అనేక భాషలు ఉన్నాయి, అనేక సంస్కృతులూ ఉన్నాయి.

మన భారతీయులకు ఇప్పటిలాగా చారిత్రక దృష్టి లేకపోవడం వలన, ప్రతి విషయాన్ని, ప్రతి సంఘటననూ, తిథులూ, వారాలతో వ్రాసే అలవాటు లేకపోవడం వలన, మన భాషలు ఎప్పటివో, ఎక్కడివో మనకు తెలియవు. పాశ్చాత్య శాస్త్రవేత్తలు ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్, రాస్‌మస్ క్రిస్టియన్ రాస్క్, రాబర్ట్ కాల్డ్‌వెల్, సర్ జార్జిగ్రియర్‌సన్, స్టెన్‌కోనోద్ పరిశోధనలు చేసి సంస్కృతం నుంచి దేశ భాషలు పుట్టలేదని రుజువు చేశారు. ఇది మన భాషల గొప్పతనాన్ని, పవిత్రతను మంట కలపడానికి బ్రిటీషు వారు చేసిన కుట్ర తప్ప మరొకటి కాదనే సనాతన వాదులూ ఉన్నారు. కానీ మన శాస్త్రవేత్తలు కోరాడ రామకృష్ణయ్య, గంటి జోగి సోమయాజులు, వర్ఘుల చిన సీతారామశాస్త్రి, మారేపల్లి రామ చంద్రయ్య, భద్రిరాజు కృష్ణమూర్తి, పి.ఎస్. సుబ్రహ్మణ్యం, శశికుమార్ దాస్, బి.పి మహాపాత్ర, ఎస్. అగస్త్యలింగం, పేరి భాస్కరరావు, కె.వి. సుబ్బయ్య, స్ఫూర్తిశ్రీ మొదలైన ప్రముఖులు కూడా పాశ్చాత్య శాస్త్రవేత్తల మార్గాన్ననుసరించి వారు చేసి నిగ్గు తేల్చిన పరిశోధనలు సజావైనవేనని అంగీకరించారు. కనుక సంస్కృతం వేరు, దేశ భాషలు వేరు.

శ్రీకృష్ణ దేవరాయలు "దేశ భాషలందు తెలుగు లెస్స" అన్నాడు. ఆయనకు సంస్కృతం ఒకటున్నదని తెలియదా! దాని గొప్పదనం తెలి యదా! లేక అది దేశ భాష కాదనుకున్నాడా? ఏదీ కాదు, సంస్కృతం విదేశ భాష అనే విషయం అప్పటివారికి తెలియదు. అప్పుడు సంస్కృతం దేశ భాషే అనుకునేవారు.

నిజానికి అది ఆర్యభాష, ఆర్యులు మధ్య ఆసియా నుంచి వలస వచ్చి ఇచ్చట స్థిరనివాసాలేర్పరచుకొని, రాజ్యములేని, ఆధిపత్యం చలాయించటం వల్ల, వారి భాషైన సంస్కృతం చదువుకుంటే గౌరవం దక్కుతుందని, అందలం ఎక్కవచ్చని, తలచి కొంత మంది పండితులై రాజాస్థానాలలో చోటు సంపాదించి సంస్కృతంలోనే కార్యకలాపాలు

సాగించటం, చర్చించటం చేసి వినోదించేవారు. అంతేగానీ బైటికి వచ్చిన తరువాత ఎవరి మాతృభాషలో వారు మాట్లాడుకునేవారు. ఇంకోరకంగా చెప్పాలంటే ఏ ప్రాంత వారు ఆ ప్రాంతంలో వారి వారి భాషలలో మాట్లాడుకునేవారు. ఆంధ్రం మాట్లాడేవారిని ఆంధ్రులని, కన్నడం మాట్లాడేవారిని కన్నడిగులని, మలయాళం మాట్లాడేవారిని మలయాళీలని, బెంగాలీలని, మరాఠీలని, సింధీలని, గుజరాతీలని ప్రాంతాన్నిబట్టి, భాషను బట్టి ఆయా పేర్లతో పిలిచేవారు. ప్రాకృతం మాట్లాడేవారిని ప్రాకృతులు అన్నారు. సంస్కృతం మాట్లాడేవారు ఉంటే వారిని సంస్కృతులు అనే వారు గదా! అటువంటి పద ప్రయోగం ఎక్కడా కనబడదు. రాయల కాలానికి ముందే తమిళం తప్ప మిగిలిన నాగరిక, ద్రావిడ భాషలు చాలా వరకు సంస్కృత మయములయి పొయినై. శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడిన తెలుగులో కూడా సగ భాగం సంస్కృత పదాలున్నై. ఆ భాషను ఆంధ్రము అన్నారు. అప్పటివారు సంస్కృత మిళితమైన తెలుగునే తెలుగనుకోవడం వల్ల 'దేశ భాషలందు తెలుగులెస్స' అన్నారు. అది మిగిలిన అన్ని భాషలకన్నా అందంగా ఉంది. దానికి కారణం నన్నయభట్టు.

వ్యాసభారతం సంస్కృతంలో ఉండటం వల్ల, సంస్కృత పాండిత్యం లేని తెలుగువారికది అందుబాటులో లేదని రాజరాజ నరేంద్రుడు వైదిక కుల బ్రాహ్మణుడు, అనురక్తుడు, సుపరిచితుడు ఆత్మీయుడు అయిన నన్నయభట్టును తెలుగులోకి ఆంధ్రీకరించమని కోరాడు. నన్నయ గొప్ప సంస్కృత పండితుడు. అతడు తెలుగు వాడు అవునో కాదో కూడా అనుమానమే. అటువంటి పేరుతో ఇంకో వ్యక్తి తెలుగు గడ్డపై లేక పోవడం వల్ల, ఇతని ఇంటి పేరుగానీ తల్లిదండ్రులుగానీ తెలియక పోవటం వల్ల, నన్ని అంటే కన్నడంలో మంచి, అందమైన అనే అర్థా లుండటం వల్లా, కన్నడ బ్రాహ్మణుల పేర్ల చివరలో భట్టు అనే పదం సహజంగా ఉండటం వల్లా ఇతడు కన్నడిగుడై ఉండవచ్చు.

నాకు తెలిసి ఒక్క నన్నయాఖ్యుడు కూడ
పుట్టలేదు తెలుగు పుడమి మీద
'నన్న' యన్న పదమునకు 'నన్ని' మూలంబు
కనుక నిజమతండు కన్నడిగుడు

తెలుగువాడైన పంప కన్నడ భారతం వ్రాసినట్లు, నన్నయ తెలుగు భారతం వ్రాశాడేమో. నన్నయభట్టు శ్రోత్రియ బ్రాహ్మణుడవటం వల్ల, పండితుడవటం వల్ల రాజాస్థానాలకే పరిమితమవటం వల్ల ఆయన ప్రజావాహినితో మమేకం అవటం అరుదైన విషయం. ఆ కారణం చేత ఆయనకు జానుతెనుగుతో పరిచయం తక్కువే అయి వుండవచ్చు. భారతాంధ్రీకరణం ఒక బృహత్కార్యం గనుక అప్పుడు తెలుగుభాషలో కావ్య రచనకు తగిన పదజాలం కూడా తక్కువే గనుక ఆయన ప్రాణ స్నేహితుడైన నారాయణభట్టు సహకారం అర్థించి వుండవచ్చు. మొత్తం మీద నారాయణభట్టు సహాయంతో నన్నయ భారత రచనకు పూనుకున్నా డనేది ఆయనే చెప్పిన విషయం. కాని అప్పుడు తెలుగు భాషకు వ్యాక రణం లేదు. అదీ ఆయనే తయారు చేసుకున్నాడు. నన్నయ సంస్కృత పండితుడు గనుక సంస్కృతమూ, తెలుగూ కలిపితే రచన సుగమమవు తుందని భావించి ఒక మిశ్రమ భాషను తయారుచేసుకొని ఉండవచ్చు. సాధారణంగా సంబంధం లేని జాతుల మధ్య సంకరణం నిలవదు. సజాతుల మధ్య సంకరణం మాత్రమే నిలుస్తుంది. శాస్త్రజ్ఞుడు పులిని, సింహాన్ని కలిపి ఒక సంకరజాతిని, బంగాళదుంప, రామములగ (టమాటా)ను కలిపి ఒక సంకరజాతిని తయారుచేసినా అవి నిలువలేదు. కానీ ఆశ్చర్యకరంగా నన్నయ తయారు చేసింది విజాతి సంకరమైనా అది శాశ్వతమైపోయింది. పాఠకుల కానందాన్ని కలిగించింది. తెలుగు భాషకు అందాన్ని, పరిపుష్టిని తెచ్చింది. ఆయన సంస్కృత పండితుడు గనుక ఆ భాషపై తనకున్న మక్కువను పురస్కరించుకొని అప్పటి పండి తుల మెప్పుకోసం తన రచనను పద్యంతో కాక శ్లోకంతో ప్రారం భించాడు.

శ్రీ వాణీ గిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాంగేషు యే
లోకానాం స్థితి మావహన్త్యవిహతాం స్త్రీ పుంస యోగోద్భవం
తే వేదత్రయ మూర్తయ స్త్రిపురుషా స్సంపూజితావ స్సురై
ర్భూయాసః పురుషోత్త మాంబుజభవ శ్రీకంధరాః శ్రేయసే

నిజంగా నన్నయభట్టు వ్రాసిన ఈ శ్లోకం ఆంధ్రభారతానికి తిలకం వంటిది.

వేదాలు సత్వగుణం, రజోగుణం, తమోగుణాలనే విష్ణువుగా, బ్రహ్మగా, శివునిగా రూపకల్పన చేశాయి. వీరికి ఆయా కార్యాలలో సహకారాన్ని అందించే శక్తి స్వరూపాలనే స్త్రీమూర్తులుగా భావించి లక్ష్మీ, సరస్వతి, పార్వతి అనే పేర్లు పెట్టడం జరిగింది. సృష్టి, స్థితి, లయములకు వీరే కారకులు. విశ్వంలో ఎక్కడ ఏది జరిగినా దానికి కారణం ఈ మూడు జంటలే. అటువంటి వీరు మీ అందరికి పరమ సుఖాన్ని ప్రసాదించుగాక అని ఈ శ్లోకానికి అర్థం. భారతం అంటే పంచమవేదం గనుక, అది సంస్కృతం లోనే వున్నది గనుక, కృత్యాది మంగళ శ్లోకాన్ని సంస్కృతం లోనే రచించటం సమంజసంగానే ఉన్నది. మొత్తంమీద రెండున్నర పర్వాల ఆంధ్రీకరణం తర్వాత భారత రచన ఆగిపోయింది. కారణం ఇతమిత్థంగా తెలియదు. ఈ పనికి నడుం కట్టి నన్నయభట్టు పండితులను, పామరులను కూడా మెప్పించ గలి గాడు. ఒక గొప్ప సాహిత్య మార్గాన్ని సృజించాడు. ఒక శైలీ సంప్రదా యానికి శ్రీకారం చుట్టి మార్గ కవితకు మార్గదర్శకుడయినాడు, అందుకే ఆయన్ను ఆదికవి అన్నారు.

ఈయన వాడిన మిశ్రభాష మూడు పూలు, ఆరు కాయలుగా అభివృద్ధి చెందటంవల్ల, దానికి సంస్కృత భాషతో ఎంతో సామ్యం ఉండటం వల్ల "తల్లి సంస్కృతంబె ఎల్లభాషలకును" అని మూలఘటిక కేతన (ఆంధ్రభాషా భూషణము) "జనని సంస్కృతంబు సర్వ భాషల కును" అని వినుకొండ వల్లభామాత్యుడు (క్రీడాభిరామము) పద్యాలు వ్రాశారు. కాని అది నిజం కాదు. తెలుగు వేరు, సంస్కృతం వేరు. ఈ రెండు భాషలకు ఎటువంటి సంబంధం లేదు. తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, తుళు, కొడగు మొదలైన 27 భాషలు మూల ద్రావిడ భాష నుంచి వచ్చినై. సంస్కృతానికి, తెలుగుకు ప్రస్తుతం ఎన్ని పోలికలున్నా అవి మౌలికంగా వేరువేరు మూలాల నుంచి వచ్చినవి. ఆర్యులు, ద్రావిడులు కలిసిమెలిసి జీవిచటం వల్ల (పెళ్ళిళ్ళు కూడ చేసుకున్నారు) వారి భాషలు కూడ కలిసిపోయినై. ఆర్యులు ఆధిపత్యం చెలాయించటం వల్ల వారి భాషా ప్రభావం మన భాషలపై పడింది. అందువల్లనే తెలుగు భాషలో 50% సంస్కృత పదాలున్నై. అంతేగాని తెలుగు సంస్కృతం నుంచి పుట్టటం వల్ల కాదు.

సంస్కృతమూ, తెలుగూ రెండూ సంబంధంలేని భాషలుగనుక వాటి స్వభావాలుకూడా వేరువేరుగా వుంటై. అవి ఏమిటో చూద్దాం.

భాషా శాస్త్రజ్ఞులు ప్రపంచంలో వున్న మొత్తం భాషలను 5000

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ammanudi+April+2016**

* * *